క్లుప్తంగా

వట్టికోట ఆళ్వారు స్వామి వర్ధంతి

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వట్టికోట ఆళ్వారు స్వామి వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆళ్వారు స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రచయితలు మేరెడ్డి యాదగిరిరెడ్డి, పున్న అంజయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ: మండలంలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఖుదాబాక్షపల్లి (బీసీ), శివన్నగూడ(ఎస్సీ), మర్రిగూడ (జనరల్) ఖాళీగా ఉన్నాయని, పదో తరగతి అర్హత కలిగిన వారు ఈ నెల 8లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

టూటౌన్ సీఐగా కొండల్‌రెడ్డి



నల్లగొండక్రైం: నల్లగొండ పట్టణ టూటౌన్, నల్లగొండ రూరల్ సీఐగా కె. కొండల్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు నిర్వర్తించిన కొండల్‌రెడ్డి టూటౌన్‌కు బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన పీఎన్‌డీ ప్రసాద్ హైదరాబాద్ ఐజీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎర్ర శంకర్



నియామక పత్రం అందజేస్తున్న శివ కుమార్

మునుగోడు: ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన ఎర్ర శంకర్ నియమితులయ్యారు. సోమవారం శంకర్‌కు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ నియామకపత్రం అందజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: పీఆర్‌టీయూ తెలంగాణ చిట్యాల మండల నూతన కార్యవర్గాన్ని చిట్యాలలో సోమవారం జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వనిపాకల జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు రాపోలు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిగా ఉరుమడ్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న షేక్ లతీఫ్, వనిపాకల జెడ్పీహెచ్‌ఎస్‌లో పీఈటీగా పనిచేస్తున్న ఎండీ.ఇమామ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కందిమళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుంటి మల్లికార్జున్, బండ మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిదల శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆదిమళ్ళ మణిరాజ్, సీహెచ్. కళింగాచారి పాల్గొన్నారు.

అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారీగా సాంబయ్య

నల్లగొండ టూటౌన్: బీజేపీ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారీగా నల్లగొండకు చెందిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్యను నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో సాంబయ్యను సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ఇతర బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. గోలి మధుసూదన్‌రెడ్డి, పెరిక మునికుమార్ కొత్తపల్లి వెంకట్, చామకూరి ప్రమోద్, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటుకు గెజిటెడ్ సంతకం తప్పనిసరి కాదు

చండూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం డిగ్రీ పట్టా జిరాక్స్‌పై గెజిటెడ్ సంతకం తప్పనిసరి కాదని చండూరు తహసీల్దార్ రవీందర్ రెడ్డి తెలిపారు. చండూరులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సంబంధిత పత్రాలతో పట్టభద్రులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ పట్టా జిరాక్స్‌పై సంతకం చేయించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే అధికారులు ఇంటి వద్దకు వచ్చి వెరిఫికేషన్ చేయరని, గెజిటెడ్ సంతకం లేకుంటే మాత్రం అధికారులు ఇంటి వద్దకు వచ్చి వెరిఫికేషన్ చేస్తారని వెల్లడించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(బీఆర్‌ఎస్‌కే)లో అనీమియా ముక్త్ భారత్‌లో భాగంగా సోమవారం వైద్యాధికారులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ గాయత్రి, డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత కలిగిన విద్యార్థులను గుర్తించి ఉచితంగా ఐరన్ మాత్రలు అందజేశారు. ఐరన్‌లోపం తీవ్రంగా ఉన్న విద్యార్థులను జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, ఫార్మసిస్ట్ రజిత, ఏఎన్‌ఎం కవిత, పుష్పలత, ఆశా వర్కర్ సునిత పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం

- పేదలకు ఆర్థికసాయం అందిస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు
- ఇద్దరితో ప్రారంభం
- నేడు 236 మంది సభ్యులు

నకిరేకల్: కష్టకాలంలో ఎందరినో ఆదుకుంటూ మేమున్నామంటూ భరోసా ఇస్తున్నారు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు. నకిరేకల్‌లోని ఇద్దరు మిత్రులు లిటిల్ సోల్జర్స్ సంస్థను స్థాపించి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. ఈ గ్రూప్‌లో చేరిన ప్రతి ఒక్కరు నెలకు రూ.200 చొప్పున ఫౌండేషన్‌కు సమకూరుస్తున్నారు. గ్రూపులోని సభ్యులు ఇచ్చే ఆర్థిక సహకారంతో ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక సహాయం అందజేస్తూ బాధిత కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.

236 మంది సభ్యులకు చేరిన గ్రూప్

నకిరేకల్‌కు చెందిన ఇద్దరు మిత్రులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్ లిటిల్ సోల్జర్స్ 2020 వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఆ గ్రూప్ ద్వారా వచ్చిన డబ్బులతో చిన్నారుల వైద్యానికి సాయం చేస్తున్నారు. ఇద్దరితో ప్రారంభమైన ఈ గ్రూప్ ఇప్పుడు 236 మంది సభ్యులకు చేరింది. ఈ గ్రూప్ ద్వారా ఇప్పటి వరకు 100 మంది బాధితులకు రూ.15 లక్షల పైగా వైద్యానికి ఆర్థిక సహాయం, 200 కుటుంబాలకుపైగా బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. కష్టం వచ్చిందంటే చాలు వేరే జిల్లా అయినా సరే వెళ్లి సాయం చేస్తున్నారు. ఇప్పటి వరకు 3 వేల పాత వస్త్రాలను సేకరించి అనాథాశ్రమాలకు అందజేశారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో తెలంగాణ నుంచి సొంత రాష్ట్రాలకు వెళ్తూ హోటల్స్ లేక భోజనానికి ఇబ్బంది పడిన



ఆర్థికసాయం అందజేస్తున్న లిటిల్ సోల్జర్స్ ప్రతినిధులు

వలస కార్మికులకు నెల రోజులపాటు ప్రతిరోజు 500 మందికిపైగా ఉచితంగా భోజనం, నీళ్లు, పండ్లు అందజేశారు.

ట్యూషన్ ద్వారా వచ్చిన డబ్బులతో..

నకిరేకల్‌కు చెందిన బ్రహ్మదేవర నరేష్ ఎమ్మెస్సీ, బీఈడీ, ఎంఎల్ఐఎస్సీ పూర్తి చేసి ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా, కర్నాటి నరేష్ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసి సుగుణ హేచరీస్‌లో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిద్దరి 2018 నవంబర్ 8న లిటిల్ సోల్జర్స్ ట్యూషన్ స్థాపించి 100 మంది విద్యార్థులకు ట్యూషన్, గురుకుల కోచింగ్ చెబుతూ వచ్చిన డబ్బులతో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవలందించారు. ఇద్దరితో మొదలైన సంస్థ నేడు 236 మంది సభ్యులకు చేరింది. .

పలు అవార్డులు

నకిరేకల్‌లోని లిటిల్ సోల్జర్స్ సంస్థకు పలు అవార్డులు దక్కాయి. వారి సేవకు మెచ్చి పీస్ ఫౌండేషన్ వారి మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు–2020, కేజీఎన్ వారి మదర్ థెరిస్సా పీస్– 2020 అవార్డు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా సేవా రత్న, పూలే జాతీయ పురస్కారం, కరోనా వారియర్స్ పురస్కారం, కాకతీయ నంది పురస్కారం ఇలా ఉన్నో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు.

చాలా తృప్తినిస్తోంది



కష్టాల్లో ఉన్నవారికి మా వంతుగా సహాయం చేయడం చాలా సంతృప్తినిస్తోంది. గ్రూప్ సభ్యులు రూ.200 ప్రతి నెలా ఫౌండేషన్‌కు అందజేసి మాకు అండగా నిలుస్తున్నారు. గతంలో నెలకు 5 నుంచి 10 మంది బాధితులు ఫోన్ చేసేవారు. నేడు నెలకు రాష్ట్రం నలుమూలల నుంచి 15 నుంచి 20 మంది ఫోన్లు చేస్తూ ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

– బ్రహ్మదేవర నరేష్, లిటిల్ సోల్జర్స్ ప్రతినిధి

పేద కుటుంబాలకు సేవ చేస్తున్నాం



వైద్యానికి డబ్బులు లేక హాస్పటల్‌లో ఉంటే ఆ బాధ నాకు తెలుసు. అలా ఎవ్వరూ ఇబ్బంది పడొద్దని లిటిల్ సోల్జర్స్ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశాం. ఆకలితో ఉన్న వారికి, అనారోగ్యం బారిన పడిన పేద కుటుంబాలకు మా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నాం. మా గ్రూప్ సభ్యుల సహకారం ఆశీర్వాదాలు మమ్మల్ని ముందుండి నడిపిస్తున్నాయి.

– కర్నాటి నరేష్, లిటిల్ సోల్జర్ ప్రతినిధి

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: తాగు నీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశించారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 7వ వార్డు పరిధి పద్మానగర్‌లో తాగు నీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో సోమవారం కాలనీని ఎమ్మెల్యే సందర్శించారు. ఇటీవల కాలనీలో బోరు వేసినప్పటికీ అది పనిచేయకపోవడంతో నీటి సమస్య నెలకొందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే మరో బోరు వేసి కాలనీ ప్రజలకు నీరు అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఏ కాలనీలో విద్యుత్ లో ఓల్టేజీ సమస్య ఉన్నా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వార్డుల కౌన్సిలర్ కొండ శ్రీను, గాజుల సుకన్య, పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి, చెవుగోని రజిత శ్రీను, గడ్డం స్వామి ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి పాండురంగారావు, హెచ్‌ఎం రాములు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, యాసారం వెంకన్న, గడ్డం స్వామి, గాజుల సుకన్య, యానాల లింగారెడ్డి, కొండ వెంకన్న, మంగినపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా భజరంగ్ ప్రసాద్

నల్లగొండ: తెలంగాణ బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సికిలంబట్ల భజరంగ్ ప్రసాద్ నియమితులయ్యారు. సోమవారం భజరంగ్ ప్రసాద్‌కు నియామకపత్రాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ అందజేశారు. గౌరవ అధ్యక్షుడు కంది సూర్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కాసోజు విశ్వనాథం, కేశబోయిన శంకర్ ముదిరాజ్, వాడపల్లి సాయిబాబా పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

నల్లగొండ టూటౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో బీజేపీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ కోరారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ మోర్చా పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు చాత్రవాస్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య, బాకి నర్సింహ, గ్యార గోపాల్, జంగయ్య, డాకయ్య, రాజారామ్, దేవేందర్ పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ కాల్వలకు నీరు విడుదల చేయాలి

నకిరేకల్ : భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల పంట పొలాలు ఎండిపోతున్నందున తక్షణమే నకిరేకల్ ప్రాంతానికి ఏఎమ్మార్పీ నీటిని విడుదల చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ కోరారు. నకిరేకల్ మండలం మంగళపల్లి, తాటికల్ గ్రామాల్లో సోమవారం సీపీఎం నాయకులతో కలిసి వారు పంటపొలాలను, తోటలను పరిశీలించారు. వర్షాభావంతోపాటు చెరువులు కుంటల్లో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో మంగళపల్లి గ్రామంలో 100 నుంచి 150 ఎకరాల వరకు వరి పొలాలు ఎండిపోయాయని స్థానిక రైతులు వారి దృష్టికి తెచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు పరిశీలించి పానగల్ ఉదయ సముద్రం నుంచి నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు కొప్పుల అంజయ్య, మర్రి బక్కయ్య, బచ్చుపల్లి లక్ష్మణ్‌రావు, పైల లింగయ్య, దోరెపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మంగళపల్లిలో ఎండిపోయిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



మర్రిగూడ: సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశాలు

రామగిరి(నల్లగొండ): ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ గణేశ్ కోరారు. సోమవారం తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎంఈఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులు, పీహెచ్‌సీలో ఆశా వర్కర్లు, ఫర్టిలైజర్ యజమానులకు హమాలీ వర్కర్లు సమ్మె నోటీసు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో గణేశ్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యలను కేంద్రం పరిష్కరించాలని కోరారు. కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, టి.పార్వతమ్మ, పూలమ్మ, రుతమ్మ, సైదమ్మ, నరాల వెంకన్న, పరమేష్, కాసాని సైదులు, నరసింహ, ధనమ్మ, రాజేశ్వరీ, సునీత, పుష్ప, రేణుక, వసంత, కనకదుర్గ, యల్లమ్మ పాల్గొన్నారు.

మర్రిగూడ: ఈ నెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మె నోటీసును సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వైద్యుడు దీపక్‌కు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆశా కార్యకర్తలతో కలిసి అందజేశారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు జంపాల వసంత, ఏర్పుల పద్మ, కాలం సుజాత, ఎస్‌కె.సైదాబి, బీమనపల్లి అరుణ, పందుల పద్మ, అందుకుల యాదమ్మ, పల్లె కౌసల్య, మేరి దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

నల్లగొండ టౌన్: ఐకేపీ వీఓలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐకేపీ వీఓల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి చిలుముల దుర్గయ్య, పాపయ్య, మంగమ్మ, రేణుక, వై.కోటిరెడ్డి, నాగమణి, చంద్రకళ పాల్గొన్నారు.

ఇష్టంతో చదివి ఉద్యోగాలు సాధించాలి

- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండరూరల్: ఇష్టంతో చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాల, ప్రతీక్ జూనియర్ కాలేజీ విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ శరవేగంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోందని అన్నారు. డిగ్రీ కాలేజీకి 200 డ్యూయల్ డెస్కు బెంచీలు, ప్రతీక్ జూనియర్ కాలేజీ ఎన్‌సీసీ క్యాడెట్‌లకు యూనిఫాం, పరేడ్ ట్రైనింగ్ యూనిఫాం, కంప్యూటర్, టేబుల్, కుర్చీలు, ఆయుధాలు, రెండున్నర లక్షల వ్యయంతో సామగ్రిని మంత్రి అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ హరిచందన, ఎన్‌సీసీ అధికారి నర్సింహ, ఘన శ్యామ్, ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, ఆర్‌ఐఓ దస్రూనాయక్, ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

ఆర్డీఓ ఆఫీస్‌ను సందర్శించిన మంత్రి

నల్లగొండ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం నల్లగొండ ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. 15 రోజుల క్రితం ప్రభుత్వ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించేందుకు మంత్రి ఆర్డీఓ కార్యాలయనికి వెళ్లారు. అక్కడ కొత్త భవనం, పాత ఫర్నిచర్‌తో ఇబ్బందులు పడుతున్నామని ఉద్యోగులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆర్డీఓ కార్యాలయ చాంబర్‌తోపాటు ఇతర అన్ని చాంబర్లలో కొత్త ఫర్నిచర్, ఏసీలను ఏర్పాటు చేసి ఇతర మౌలిక వసతులను కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా కల్పిస్తామని మంత్రి వారికి చెప్పారు. 15 రోజుల్లోనే ఏసీ ఫర్నిచర్లను ఏర్పాటు చేయించి పరిశీలించేందుకు ఆర్డీఓ కార్యాలయానికి మంత్రి వెళ్లారు. ఆయన వెంట ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, కలెక్టర్ హరిచందన, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, ఆర్డీఓ రవి, తహసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన మంత్రి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, బుర్రి చైతన్య దంపతులను మంత్రి ఆశీర్వదించారు. అదేవిధంగా పురోహితుడు నాగరాజు నూతన చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డికి ఆశీర్వచనం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ఇతర కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని సత్కరించారు.

డైరీ ఆవిష్కరణ

నల్లగొండ: తెలంగాణ క్లస్టర్ రీసోర్స్ పర్సన్ అసోసియేషన్ డైరీని సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరిచందన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రావిరాల వీరేంద్రకుమార్, డీసీఈబీ సెక్రటరీ కొమ్ము శ్రీనివాస్, టీసీఆర్‌పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు సంతోష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. బిచ్యానాయక్, జిల్లా అధ్యక్షుడు కామనబోయిన కేశవులు, ప్రధాన కార్యదర్శి పగిడిపాటి ప్రవీణ్, కొంపెల్లి రమేష్, దాస నాగేందర్, శ్రీనివాసచారి, గోవర్ధన్ పాల్గొన్నారు.

పీఆర్‌జీటీపీ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

నల్లగొండ టూటౌన్: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (పీఆర్‌జీటీఏ) 2024 సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరిచందన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురుకులాల టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీదేటి లక్ష్మారెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. సూర్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షురాలు సంధ్యారాణి, కార్యదర్శి అబ్దుల్ మజీద్, స్వప్న, షేక్ అహ్మద్, షేక్ సయ్యద్ బాబా పాల్గొన్నారు.

ఈద్గా మినార్ నిర్మాణానికి విరాళం

చిట్యాల: గుండ్రాంపల్లి గ్రామంలో ఈద్గా మినార్ నిర్మాణానికి రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యాభై వేల రూపాయల విరాళాన్ని సోమవారం ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎండీ.జహంగీర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, ఎంపీటీసీ దుబ్బ పద్మకుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్, ఎండీ.జబ్బార్, షేక్ పక్కీర్, గాలిబ్‌ఖాన్, పాజీద్, ఆమేర్ పాల్గొన్నారు.



మహిళా డిగ్రీ కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహూకరించిన బెంచీలపై కూర్చున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరిచందన



బుర్రి శ్రీనివాస్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

పలువురికి నివాళి

కేతేపల్లి: మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన గూడపూరి శేషు చిట్యాల మండలం పెదకాపర్తి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం తుంగతుర్తి గ్రామంలో శేషు మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5000 అందజేశారు. ఆయన వెంట కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ జి.సుధీర్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, వెంకన్న తదితరులు ఉన్నారు.

శాలిగౌరారం: మండల కేంద్రంలో ఆదివారం విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రైతు జోగు మల్లయ్య మృతదేహాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం సందర్శించి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, చింత ధనుంజయ్య, బొడ్డు నగేశ్, వేముల కిరణ్‌కుమార్, పరమేశ్, గోపినాథ్ నివాళులర్పించారు.

మర్రిగూడ: రాంరెడ్డిపల్లిలో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతిచెందిన పగిళ్ల వెంకటేష్ మృతదేహాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి చిన్నారుల విద్య, భవిష్యత్‌కు బీసీ సంక్షేమ శాఖ ఆర్థిక సహాయం అందజేస్తుందని హామీ ఇచ్చారు.

నల్లగొండ టూటౌన్:పట్టణంలోని పద్మనగర్ కాలనీకి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు పెండెం ధనంజయ్య మాతృమూర్తి నాగమణి మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని సోమవారం మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. చెరుకు సుధాకర్, దత్త గణేష్, సదానందం, జనార్దన్‌రావు, మిర్యాల యాదగిరి, జయప్రకాశ్, శేఖర్ నివాళులర్పించారు.

గ్రామానికి సేవ చేయడం అదృష్టం



తిప్పర్తి మండలం పజ్జూరు మాజీ సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన గ్రామస్తులు

రామగిరి(నల్లగొండ): గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పజ్జూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎస్‌కె.మోయిజ్ అన్నారు. సోమవారం తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం కార్యదర్శి హరిచంద్ర ఆధ్వర్యంలో సర్పంచ్, కో ఆప్షన్ సభ్యులు, వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుకన్య శ్రీనివాస్, కార్యదర్శి హరిచంద్ర,కో ఆప్షన్ సభ్యుడు, రాగి మురళి, చంద్రశేఖర్, మాజీ వార్డు మెంబర్లు దొమ్మాటి శ్రీనివాస్, యం.శోభన్‌బాబు, భాస్కర్, కె.శ్రవణ్, అరుణమ్మ, కవిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న దామెరభీమనపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనిల్‌రెడ్డి సహకారంతో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాస బాలరాజు, దివాంత తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: ఇటీవల పదవీకాలం పూర్తిచేసుకున్న మండలంలోని మనిమద్దె తాజా మాజీ సర్పంచ్ లింగాల కళమ్మతోపాటూ వార్డు సభ్యులను గ్రామస్తులు, సోమవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీగా పోటీచేసే అవకాశం కల్పించాలని వినతి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో పార్టీ పార్లమెంటరీ బోర్డు మెంబర్, ఓబీసీ జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. తాను 40 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్నానని వివరించారు.



వినతిపత్రం అందజేస్తున్న గోలి మధుసూదన్‌రెడ్డి

ఆర్థిక సహాయం అందజేత

మర్రిగూడ: మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన పల్లేటి పెద్దమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ.10వేలను స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. మార్నేని లూర్ధయ్య, కొయ్య ఆరోగ్యం మేల్కి, మార్నేని ప్రశాంత్, బల్తా, అనిల్, కిరణ్, రెడ్డి మాసు రాజు, రాములు, అంతయ్య పాల్గొన్నారు.

లెప్రసీ ఆస్పత్రిలో అన్నదానం

నల్లగొండ: పట్టణంలోని ఎఫ్ఆర్ లూయిజ్ పెజ్జోని లెప్రసీ ఆస్పత్రిలో సోమవారం కాశిమల్ల పాండురంగయ్య కూతురు స్వర్ణలత జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 8వ వార్డులో 200 మంది స్కూల్ పిల్లలకు, లెప్రసీ రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాశిమల్ల పాండురంగయ్య, స్వరాజ్యం, క్రాంతికుమార్, వజ్జ రమేష్ పాల్గొన్నారు.

పోస్టు కార్డుపై సీఎంకు వినతి



పోస్టుకార్డులతో విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కరించాలని ముఖ్యమంత్రికి సోమవారం విద్యార్థులు పోస్టుకార్డుల ద్వారా విన్నవించారు. పాఠశాలలో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయుడు, నాలుగు సంవత్సరాలుగా సైన్స్ ఉపాధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉండడం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. బాలికల మూత్రశాలకు పైకప్పు లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడికి అవార్డు



అవార్డు అందుకుంటున్న వెంకటరమణ

నకిరేకల్: స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణకు ఉత్తమ అధ్యక్షుడు అప్రిసియేషన్ అవార్డు లభించింది. జోన్ చైర్మన్ రావిరాల అశోక్ పరిధిలో ఉన్న నకిరేకల్ లయన్స్ క్లబ్ పలు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంది. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో పిన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పట్టి హిల్ చేతుల మీదుగా వెంకటరమణ అవార్డు అందుకున్నారు.

బసవేశ్వరుడి పటం బహూకరణ

నల్లగొండ టూటౌన్: మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బుర్రి శ్రీనివాస్‌రెడ్డికి వీరశైవలింగం బలిజ సంఘం జిల్లా కమిటీ నాయకులు సోమవారం బసవేశ్వరుడి చిత్రపటాన్ని బహూకరించారు. బసవేశ్వరుడి విగ్రహ ఏర్పాటుకు పట్టణంలోని కోర్టు ఎదుట స్థలం కేటాయించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొజ్జ నాగరాజు, ఇమ్మడి పరమేష్, సంఘం జిల్లా అధ్యక్షుడు పోగాకు నాగరాజు, ధర్మిశెట్టి కోటి, కర్నె వరప్రసాద్, కోట నాగరాజు పాల్గొన్నారు.



చిత్రపటం బహూకరిస్తున్న సంఘం నాయకులు